## బీఆర్ఎస్‌కు కుర్మసంఘం మద్దతు



మక్త లక్ష్మాపురంలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న సంఘం సభ్యులు

పెద్దశంకరంపేట, నవంబర్ 24 : పెద్దశంకరంపేట మండలం మక్త లక్ష్మాపురం గ్రామంలో గ్రామ కుర్మసంఘం సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి మద్దతు పలికారు. శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. మక్త లక్ష్మాపురం గ్రామానికి చెందిన నాగధర ముదిరాజ్ కుటుంబాలు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవితారమేశ్, నాయకులు పల్లె ఉమాకాంత్, మల్లేశం, చంద్రమ్మ, సతీశ్,తదితరులు ఉన్నారు.

## 'ఖేడ్'కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



పెద్దశంకరంపేట : రోడ్‌షోకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెద్దశంకరంపేట, నవంబర్ 24 : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నారాయణఖేడ్‌లో రోడ్‌షో నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం పెద్దశంకంపేట మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లారు,. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయ రామరాజు ఆధ్వర్వంలో భారీ సంఖ్యలు సుమారు 50 వాహనాల్లోతరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, రైతు బంధు మండలాధ్యక్షడు సురేశ్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దత్త, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌కే మా మద్దతు



వంజరి సంఘం సభ్యులతో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎదుగని వెంకటేశం

నిజాంపేట, నవంబర్ 24 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని వంజరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎదుగని వెంకటేశం అన్నారు. శుక్రవారం నిజాంపేటలో గ్రామ వంజరి సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నిజాంపేటలో వంజరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గతంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రూ.5 లక్షలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రజలంతా సీఎం కేసీఆర్ నాయకత్వం కోసం ఎదురుచేస్తున్నారని మూడోసారి సీఎం కావడం ఖాయమన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త ధనుంజయ వెంకటేశం అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, గ్రామ వంజరి సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, సభ్యులు సదాశివలింగం, రామచంద్రం, ప్రభాకర్, లక్ష్మణ్, సిద్ధిరాములు తదితరులు ఉన్నారు.

### బీఆర్టీయూ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడిగా ఏర్పుల బాల్‌రాజ్

తూప్రాన్, నవంబర్ 23 : బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తూప్రాన్ పట్టణానికి చెందిన ఏర్పుల బాల్‌రాజ్‌ను నియమించారు. శుక్రవారం బీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి, టీఏటీయూ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య నియామక పత్రాన్ని అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట మండలాధ్యక్షుడు దుంపల అశోక్, భిక్షపతి, ఆంజనేయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



వట్‌పల్లిలో ప్రచారం చేస్తున్న చంటి పద్మావతి



అందోల్ : అందోల్ -జోగిపేట మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## జోరుగా ఇంటింటి ప్రచారం

వట్‌పల్లి, నవంబర్ 24: స్థానిక అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా పంపాలని అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి చంటి పద్మావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం వట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, గెలిచిన తర్వాత అమలు చేయనున్న పథకాలను వివరించారు. పలువురు మహిళలు బొట్టుపెట్టి స్వాగతం పలుకగా, చిరు వ్యాపారులు క్రాంతి కిరణ్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేఖాబుద్దిరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు అశోక్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యు డు కుతుబొద్దీన్, నాయకులు బస్వరాజ్, మధు, అప్పరావు, వీరేశం, సుభాశ్ మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఓటు మారితే చీకటి రాజ్యమే..



ధనూర గ్రామంలో మహిళలతో బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్

- కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ అంధకారమే
- ప్రజా సమస్యలు పరిష్కరించేది కేసీఆర్ సర్కారే
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్

టేక్మాల్, నవంబర్ 24: కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ అంధకారం అవుతుందని అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి, బర్ధిపూర్, దాదాయిపల్లి, మల్కాపూర్, ధనూర, పాల్వంచ, శేరిపల్లి, ఎలకుర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణను చీకటి రాజ్యంగా మారుస్తారన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక తెలంగాణ ప్రజల జీవన విధానం మారిందన్నారు. నాటి తెలంగాణను ప్రస్తుత తెలంగాణను చూసి ప్రజలు ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్‌నే గెలిపించుకోవాలని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కాపీ కొడుతున్నదన్నారు. కాపీ కొట్టే ప్రభుత్వం వద్దు, ఆచరణలో చూపే ప్రభుత్వమే కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. తెలంగాణ రైతులు సుఖంగా ఉండాలంటే మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**3 గంటల కరెంట్‌తో బీడు భూములే..**

రైతులకు 3 గంటల కరెంట్ చాలు అన్న కాంగ్రెస్ రైతుల భూములను బీడుగా మార్చడానికే చూస్తున్నదన్నారు. అలాంటి కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. తిరిగి తెలంగాణ ప్రజలు సంక్షేమ పథకాలు ఇలాగే పొందాలని, అందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి తెలంగాణ తెచ్చిన కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. అనంతరం తంపూలూర్ గ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు 30 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాశ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు సాయిలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముఖ్తార్, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీటీసీ బాలయ్య, తదితరులు ల్గొన్నారు.

# విలువైన భూములను కోల్పోతున్నాం

**మాకు నోటీసులు ఇవ్వకుండా బైపాస్ రోడ్డు వేస్తారా..**

రామాయంపేట, నవంబర్ 24: ఎల్కతుర్తి-మెదక్ రోడ్డు పనులపై తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పనులను చేయడం తగదని బైపాస్ రోడ్డులో భూములను కోల్పోతున్న స్థానిక ప్రజలు రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి రోడ్డు పనులను అడ్డుకున్నారు. శుక్రవారం రామాయంపేట పట్టణంలోని గతేడాది కాలంగా మెదక్ ఎల్కతుర్తి రోడ్డు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం సర్వేలను చేపట్టింది. మెదక్ జిల్లా కేంద్రం నుంచి రామాయంపేట కు వచ్చేవరకు ఎక్కడ కూడా బైపాస్ రోడ్డు లేదు. కేవలం రామాయంపేట పట్టణ సమీపంలోనే బైపాస్ రోడ్డు వేసేందుకు అధికారులు నిశ్చయించడంతో గతంలో ఈ విషయమై కోర్టుల వరకు వెళ్లి రోడ్డు పనులు ఆగిపోయాయి. వారం రోజులుగా కాంట్రాక్టర్ మళ్లీ రోడ్డు పనులు చేపట్టి స్థానికుల భూముల నుంచి బైపాస్ రోడ్డు సర్వేలు చేయడమే గాకుండా భూములు ఉన్న వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఏకంగా వారి భూముల్లో రోడ్డుతో పాటు సిమెంట్ పనులు చేపడుతున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక భూబాధితులు తమ భూముల వద్దకు చేరుకుని పనులను నిలిపేశారు. అక్కడికి చేరుకున్న సంబంధిత కాంట్రాక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. మాకు బైపాస్ వద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని తమకు నోటీసులు గాని సమాచారం ఇచ్చిన తర్వాతనే పనులు మొదలు పెట్టాలని కోర్టు కూడా తీర్పు ఇవ్వడం జరిగిందని మెదక్ రోడ్డుపై గంట పాటు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం



రోడ్డు కాంట్రాక్టర్‌తో స్థానికుల వాగ్వాదం

చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ పనలు నిలిపేయాలని లేకుంటే తామే పనులను చేపట్టిన వాటిని కూల్చివేస్తామని హెచ్చరించారు. రోడ్డుపై అడ్డంగా పెట్టిన బారికేడ్లను అక్కడే ఉన్న స్థానికులు తొలగించారు. మాకు పరిహారం ఇచ్చిన తర్వాతనే రోడ్డు పనులు నడువాలి, అప్పటి వరకు నడవద్దని ఒకవేళ పనులు గనుక దొంగ చాటుగా చేపడితే తాము మూకుమ్మడిగా ఆత్మహత్యలకు వెనుకాడమని హెచ్చంచారు. తమ విలువైన కమర్షియల్ భూములను ఎలాంటి పరిస్థితుల్లో కూడా కోల్పోమని, కచ్చితంగా తమ భూములు తమకు దక్కాల్సిందేనన్నారు. అధికారులు తమరిని సంప్రదించకుండా పనులు చేపట్టాలని ఆర్డర్ ఇవ్వడం తగదన్నారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ పనులను ఆపేసి వెళ్లిపోయారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**CHANGE OF NAME**

★I, ANURADHA BISHAM, W/o. Bisham Anjaneyulu, R/o. 1-93/1, Minpur, Pulkal, Sangareddy, Telangana-502 293, have Changed My Name to BISHAM MANJULA for all future purposes.
NT-320559

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.